## సందేహాలు - సమాధానాలు :

శ్లో॥ ఓంకార మూలమంత్రాఢ్యః పునర్జన్మ దృఢాశయః
గోభక్తో భారత గురుః హిందుర్హింసక దూషకః (మాధవ దిగ్విజయం 14వ శతాబ్ది)

ఓంకారాన్ని మూలమంత్రంగా భావించేవాడు, పునర్జన్మ పట్ల విశ్వాసం గలవాడు, గోభక్తుడై భారతదేశం నుండి స్ఫూర్తిని పొందేవాడు, హింసను త్యాగం చేసేవాడు హిందువు.

ప్రశ్న : ఆవుపాలు, ఆవునెయ్యి మేధాశక్తిని ఎలా కలుగజేస్తాయి?

సమాధానం : **అన్నమశితం త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో ధాతు స్తత్పురీషం**
**భవతి యో మధ్యమస్తన్మాంసం యో ణిష్ఠస్తన్మనః (చాంధోగ్య ఉపనిషత్తు 6-5-1)**

మనం తిన్న ఆహారం మూడు భాగాలుగా విభజింపబడుతోంది. అన్నంలోని స్థూలభాగం మలముగా మారుతుంది. మధ్యభాగం మాంసం అవుతుంది. సూక్ష్మభాగం మనస్సుగా మారుతుంది.

పై శ్లోకము ననుసరించి ఆహారముగా తీసుకొన్న ఆవుపాలు, ఆవునెయ్యి వలన సత్వగుణముతో గూడిన మనస్సు ఏర్పడును. జ్ఞాపకశక్తి మనస్సులో నిక్షిప్తమై ఉండి మెదడు ద్వారా వ్యక్తమగును. ఆవునెయ్యి మెదడులోని గ్రేమేటరు (Grey matter)ను వృద్ధి చేయును. గ్రేమేటరు ఎక్కువ ఉన్నవారికి జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉండును.

ప్రశ్న : ఆవునెయ్యి, వెన్నతో సహజమైన వ్యాధి నిరోధక శక్తి ఎలా పెరుగును?

సమాధానం : **తేజో సితం త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో ధాతుస్తదస్థి భవతి**
**యో మధ్యమః స మజ్జా యో ణిష్ఠః సా వాక్. (ఛాందోగ్య ఉపనిషత్తు 6-5-3)**

మనం భుజించిన తేజస్సు (అగ్ని) మూడుగా విభజింపబడుతుంది. (మనం తినే అగ్ని అంటే నెయ్యి, నూనె, వెన్న వగైరాలు). ఈ తేజస్సులోని స్థూలభాగం శరీరంలోని ఎముకలుగా మారుతుంది. మధ్యభాగం మజ్జ (మూలుగు) అవుతుంది. సూక్ష్మభాగం వాక్కు అవుతుంది.

పై శ్లోకమును బట్టి దేవతాశక్తితో కూడిన ఆవునెయ్యి, వెన్న తినినచో ఎముకలలో మంచి మూలుగు ఉత్పత్తి అగును. మనలోని రక్తము మూలుగులో ఉత్పత్తి అవుతుంది. రక్తములోని తెల్లకణములు రోగనిరోధక శక్తికి మూలము. శరీరములో బాక్టీరియా, వైరస్ క్రిములు చేరినపుడు వీటిని టి. లింఫోసైట్స్ అనే తెల్లకణములు చంపివేయును. ఈ విధముగా ప్రతివ్యక్తి సహజమైన వ్యాధి నిరోధక శక్తిని ఆవునెయ్యి, వెన్న ద్వారా పొందగలరు. ఎయిడ్స్ వ్యాధిని కూడా అరికట్టవచ్చును. గోవు మూపురము క్రింద ఉన్న వెన్నుపూసలో 'స్వర్ణనాడి' వున్నది. అది సూర్య కిరణములు సోకినప్పుడు ఉత్తేజితమై స్వర్ణశక్తితో కూడిన వ్యాధి నాశక కెరొటిన్ అనే పదార్థాన్ని ఉత్పత్తి చేసి ఆవుపాలలో చేరుస్తుంది. ఇది లేత పసుపు రంగులో ఉండును. తశాస్త్రజ్ఞులు కూడా దీనిని ధృవీకరించారు.

ప్రశ్న : పునర్జన్మ ఉన్నదా?

సమాధానం : ప్రతి జీవికి పునర్జన్మ ఉన్నదని ఉపనిషత్తులలోను, భగవద్గీతలోను చెప్పారు. అవి మనకు ప్రామాణికము.

ప్రశ్న : ఈ జన్మలో తీసుకొన్న ఆవుపాలు, ఆవునెయ్యి వచ్చే జన్మకు ఎలా మేలు చేస్తాయి?

సమాధానం : జీవుడు మరణ సమయమున శరీరమును విడచునపుడు మనస్సు, సూక్ష్మ పంచ జ్ఞానేంద్రియముల (చర్మము, కన్ను, చెవి, నాలుక, ముక్కు అనే 5 జ్ఞానేంద్రియముల యొక్క సూక్ష్మ అంశ) యొక్క సంస్కారములను గొనిపోయి, మరల తగిన తల్లి గర్భమున జన్మించును. అంటే ప్రస్తుతము మనకు ఉన్న మనస్సు, సూక్ష్మ పంచ జ్ఞానేంద్రియములు మరణానంతరము ఈ జీవునితో వచ్చే జన్మలో వచ్చే శరీరంలోనికి ప్రవేశించును. ఆవుపాలు, నెయ్యి యొక్క సూక్ష్మ అంశతో ఏర్పడిన మేధాశక్తితో కూడిన మనస్సు వచ్చే జన్మలో మనకు బాల్యమునుంచే మేధాశక్తిని ప్రసాదిస్తుంది. బాలమేధావులను మనం అచ్చటచ్చట చూస్తున్నాము కదా!

<u>గోలోకం :</u> బ్రహ్మలోకానికి పైన వైకుంఠం, ఆపైన కుమారస్వామి లోకం, ఆపైన కైలాసం ఉన్నాయి. కైలాసానికి దగ్గరగా గోలోకం ఉన్నది. అక్కడ దివ్యగోవులు, శ్రీకృష్ణుడు దివ్యరూపములో ఉంటారు. ఈ దివ్యగోవుల అంశయే భూలోకంలో గోవుగా అవతరించాయి.

<u>దేవలోకానికి ఆధారశక్తి గోవు :</u> యజ్ఞములో ఆవునెయ్యి హవిస్సుగా దేవతలకు చేరి దేవతలను పోషించుచున్నది. గోవు శరీరములోని ప్రతి అణువులో దేవతా శక్తులు ఉన్నాయని దివ్యదర్శనశక్తి కలిగిన మహర్షులు చెప్పారు. గోవునుంచి ప్రసరించే శక్తి తరంగాలు మహాశక్తివంతమైనవి. వాటి 'ఆరా' (Aura) (కాంతి ఆవరణ) చాలాదూరం విస్తరించి ఉంటుంది. అందుకే గోశాల దేవాలయమంతటి పవిత్రమైనది. గోవు సమీపంలో దేవతా స్తోత్రాలు, జపముచేస్తే అత్యధిక ఫలం లభిస్తుంది. పిశాచశక్తులు భూతప్రేతాదులు, దృష్టిబాధలు గోవులున్న చోటుకు రావు. గ్రహదోషాలు పోవటానికి గోవును సేవించుట సులువైన అత్యున్నత మార్గము. నవధాన్యములను నానబెట్టి, పళ్ళు, బెల్లము కలిపి ఆవుకు తినిపించిన గ్రహదోషములు పోవును.

<u>గోధూళి :</u> గోవు కాలిగిట్టలలో అన్ని పుణ్యతీర్థాలు ఉన్నాయి. ఆవులు నడుస్తున్నపుడు వాటి గిట్టలనుండి లేచేదుమ్ము ఎవరి తలమీద పడితే వారు పవిత్రులు అవుతారు. గోధూళి మనమీద పడిన సమయంలో ఏకార్యం చేసినా సఫలమవుతుంది. గంగకంటే గోధూళి గొప్పది.

<u>ఆవు-ఆవుపేడ :</u> ఆవు భూమికి మాత. భూమికి ఆహారం ఆవుపేడ, ఆవుమూత్రం. వీటివల్ల భూమిలోని సారం వృద్ధి అవుతుంది. కొన్ని లక్షల సంవత్సరములుగా ఆవులు భూమిని పోషిస్తున్నాయి. ప్రస్తుతం మనము రసాయన ఎరువులతో భూములను బంజరులుగా మార్చబోతున్నాము. ఎవరి గృహాలలో వాకిళ్ళు ఆవుపేడతో అలుకుతారో వారు అణుధార్మిక కిరణాల నుండి సురక్షితంగా ఉంటారు. ఆ ప్రదేశములో పాదరక్షలు లేకుండా సంచరించిన, ఆవుపేడలోని పరిశుద్ధ తేజస్సు పాదముల ద్వారా దేహములోనికి వ్యాపించి ఆరోగ్యమును, తేజస్సును కలుగచేయును.

<u>గోమూత్రం :</u> భారతీయ గోవుయొక్క మూత్రములో కాంతి పదార్థం ఉంటుంది. అది మానవుని శరీరంలో ప్రవేశించి బంగారంగా పరివర్తన చెందుతుంది. ఆ స్వర్ణంలో సర్వరోగ నివారణ శక్తి వుంటుంది. గోమూత్రములో అనేక రసాయనాలు ఉన్నవి. "గోమూత్రే త్రిదినం స్థాప్య విషంతేన విశుద్ధ్యతి" - (భావప్రకాశ గ్రంథము) ఎటువంటి విషమైనా గోమూత్రములో 3 రోజులు ఉంచిన అది శుద్ధ మగును. రకరకాల ఔషధ ద్రవ్యాలను శుద్ధి చేయుటకు గోమూత్రం వాడుతారు. గోమూత్రం సేవించిన రక్తములోని విషములను శుద్ధిచేస్తుంది, సత్వగుణమును పెంచుతుంది, అనేక దీర్ఘ వ్యాధులను నయము చేస్తుంది. గోమూత్రం విలువను గుర్తించి అనేకమంది గోమూత్రం సేవించుచున్నారు. శుద్ధిచేసిన గోమూత్రం అనేక చోట్ల దొరుకుచున్నది.

<u>ఆవువెన్న (నవనీతము) :</u> దీనిలో షడ్రుచులలో ఏ రుచికి చెందని సాత్విక మధుర రసము (ఇది మామూలు తీపిరుచి కాదు) ఉన్నది. ఇది శాంతి, సత్వగుణముతో కూడిన మనస్సును ప్రసాదించును. అందుకే శ్రీకృష్ణుడు నవనీతమును నోటినిండా తినేవాడు.

ప్రపంచములోని అభివృద్ధి చెందిన దేశములలోని వారందరు ఆవుపాలనే వాడుచున్నారు. గేదెపాలు వాడుట లేదు. దురదృష్టవశాత్తు మనదేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో గేదెపాలు వాడుచున్నారు. ఈ కారణంగా మన ఆరోగ్యం, మేధాశక్తిని కోల్పోతున్నాము. మేల్కొనండి. దేశీయ ఆవుపాలు, ఆవునెయ్యి వాడి మనకు, మన దేశమునకు మేలు చేసుకొందాము.

డా॥ రేమెళ్ళ సత్యనారాయణ రావు
M.B.B.S., D.V.,
స్టేషన్‌తోట, గాంధి నగర్,
నూజివీడు,
కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 08656 - 232333

హరేకృష్ణ

# చెట్లను పెంచండి - మానవాళిని, ప్రకృతిని రక్షించండి

వృక్ష సంపదను విరివిగా వృద్ధిచేస్తే వాతావరణ కాలుష్యం తొలగుతుందని భౌతిక విజ్ఞాన శాస్త్రం చెబుతోంది. మన ప్రాచీన సంస్కృతి కూడా వృక్ష సంపద గురించి ఎన్నో సూక్ష్మ విషయములను చెప్పింది.

వరాహపురాణం 172వ అధ్యాయంలో

ఫలంతి వత్సరే మధ్యే ద్వౌ వారౌ శకునాదయః
సాంవత్సరం పితుర్మాతురపకారం ఫలైః కృతమ్
ఏవం పుత్రసమా రోపా ఏవం తత్వవిదోవిదుః - అని చెప్పారు.

చెట్లు తమ ఫలాలతో తమను నాటి పెంచిన వారిని జన్మపొడుగునా పోషిస్తాయి. అందుకే వృక్షాలకూ, కన్నకొడుకుకూ తేడా లేదు. అన్ని జీవులకు నీడనిస్తాయి. పక్షులకు కాయలు, పండ్లు రూపేణా ఆహారాన్ని యిస్తాయి, వాటి నివాసానికి ఆశ్రయం ఇస్తాయి. కొన్ని పవిత్రమైన చెట్లు పవిత్ర హోమకార్యాలకు సమిధలను యిస్తాయి. వాటి కాలం చెల్లినా వంటచెరకుగానో, యింటి దూలంగానో ఉపకరిస్తాయి. ఇంతటి త్యాగం చెట్లకు ఉన్నది. చెట్లు చేసే ఉపకారాన్ని మనం ఆదర్శంగా తీసుకోవాలి.

చెట్లు పెంచితే కలిగే పుణ్యఫలాన్ని వరాహపురాణంలో చెప్పారు.

భూమిదానేన యే లోకా గోదానేన చకీర్తితాః
తేలోకాః ప్రాప్యంతే పుంభిః పాదసానం ప్రరోపణే

భూమిదానం చేసినందువల్ల ఎంతటి పుణ్యఫలం దక్కుతుందో గోదానం చేసినందువల్ల ఎంతటి ఉత్తమ లోకప్రాప్తి కలుగుతుందో అంతటి పుణ్యం చెట్లు నాటితే వస్తుంది.

చెట్లలో కొన్ని "ఔషదగుణం కలిగిన మూలికా వృక్షములు, కొన్ని దైవశక్తి గల దేవతా వృక్షములుగా మన ఋషులు వివరంగా మనకు అందించారు. భారతమాత భూమండలానికి హృదయం లాంటిది. మనదేశంలో ఉన్న మూలికా వృక్షములు, దేవతా వృక్షములు మరే దేశంలోనూ కానరావు.

ఆధునిక శాస్త్రజ్ఞులు కూడా విశేషగుణం కలిగి ఉన్న మన భారతదేశపు చెట్లను గుర్తిస్తున్నారు. వారి పరిశోధనకు ఎక్కువగా మన ఋషుల గ్రంథములపై ఆధారపడుచున్నారు.

మానవుని గుణమును బట్టి, తనకు చుట్టూ కొంత అయస్కాంత శక్తి (Aura) కలిగి ఉంటాడని శాస్త్రజ్ఞులు కూడా ధృవీకరించారు. అలాగే కొన్ని చెట్లు అనుకూల శక్తుల్నీ (Positive Energy) కొన్ని చెట్లు ప్రతికూల శక్తుల్నీ (Negative Energy) ప్రసరిస్తూ ఉంటాయని కనుగొన్నారు.

రక్షాకరమైన పవిత్ర దేవతాశక్తిని (Positive Energy) పరిసరాలలోనికి ప్రవేశింపచేయు దైవశక్తి గల వృక్షాలను పెంచుదాము. ప్రతికూల శక్తిని విడుదల చేసే వృక్షాలను పెంచవద్దు.

పాజిటివ్ (దైవ) శక్తి తరంగాలను ప్రసరింపచేయు దేవతావృక్షములు - రావి, మఱ్ఱి (వటవృక్షం), మోదుగ (పలాశ), వేప, కదంబం (కడిమి), జమ్మి (శమీ), ఉసిరి, మారేడు, తులసి, గందపుచెట్టు, ఎర్రచందనము, మేడి (ఔదుంబరం), కొబ్బరి, తెల్లజిల్లేడు (శ్వేతార్కము), రుద్రాక్ష.

ఔషధ గుణములు కలిగిన మూలికా వృక్షములు - ఉసిరి, కరక్కాయ, తాణికాయ (ఈ మూడింటిని త్రిఫలములు అంటారు) తెల్లమద్ది చెట్టు (అర్జున), అశ్వగంధ (పెన్నేరు), మారేడు, కానుగ, వెలగ, దేవదారు మొ॥నవి శుశృతుడు 750 చెట్లను ఔసధ గుణము కలవిగా చెప్పారు.

ఫలవృక్షములు - ప్రపంచంలో సూర్యశక్తితో ఫలములను ప్రసాదించే చెట్లుగల కొద్ది దేశములలో మనదేశము ఒకటి. సూర్యశక్తిలో ఉన్న ప్రాణశక్తి ఫలములు, కాయధాన్యములలో నిక్షిప్తమై ఆశక్తి ఆహారము ద్వారా మనము పొందుచున్నాము. గ్రీన్‌హౌస్‌లో Artificial గా పండించే ఫలములలో సూర్యశక్తి, ప్రాణశక్తి ఉండదు. వీలున్న చోటల్లా ఫలవృక్షములను విరివిగా పెంచాలి. అవి - మామిడి, సపోట, వెలగ, జామ, నేరేడు, ఉసిరి, పనస, పొగడచెట్టు మొ॥నవి.

వేపచెట్టు విశేషము - రక్తశుద్ధి చేస్తుంది, బాక్టీరియా, వైరస్‌లను నశింపచేస్తుంది. అన్నిచెట్లు పగలు ఆక్సిజన్ వదలును. రాత్రి కార్బన్ డయాక్సైడు వదలును. వేపమాత్రం రాత్రికూడా ఆక్సిజన్ వదలును. రావి - ఈథర్ (Ether) గాలి వదలును. శబ్ద తరంగాలు ఈథర్ వాయువు ద్వారా పయనించును. సంతానోత్పత్తికి రావిచెట్టు గాలి మంచిది. తులసి - అన్నిచెట్లూ ఆక్సిజన్ వాయువును వదలును. తులసి ఓజోను ($O_3$) వాయువును వదలును. ఇది ఆక్సిజన్ కన్నా మంచిది. తులసి లేని యిల్లు వ్యాధికారకము. తులసి, ఉసిరి, మారేడు - ఉన్న ఇల్లు మహాక్షేత్రంగా మన పెద్దలు చెప్పారు. ఈ 3 చెట్లను పెంచి ప్రతిగృహమును మహాక్షేత్రంగా చేసుకోవచ్చును.

ప్రతి దేవాలయంలో **Endowment Department** వారు దేవతా వృక్షములను తప్పక పెంచవలెను.

కోట్లకొలది ఖర్చుతో మొక్కలును పెంచి ప్రజలకు అందచేస్తున్న **Social Forest Department** వారు ఉపయోగపడని నిద్రగన్నేరు, చింత (ఇది కార్బన్ డయాక్సైడు వాయువును వదలును) మొ॥ చెట్లను పెంచుట మాని, పైన వ్రాసిన దేవతా వృక్షములు, మూలికా వృక్షములు పెంచి ప్రజలకు, గ్రామములకు అందచేయాలి.

ప్రతి పంచాయితీ గ్రామం, పట్టణములలో 2 ఎకరములు తక్కువ కాకుండా స్థలం కేటాయించి దానిలోనే పంచాయితీ ఆఫీసు మరియు పైన వ్రాసిన దేవతా, మూలికా వృక్షములు పెంచి వాటి ఔషద గుణములను గోడలమీద వ్రాయించి వాటి ఔషదగుణము ప్రజలకు తెలిసేటట్లు చేసి వారి ఆరోగ్యమును పెంపొందించాలి.

గవర్నమెంటు ఆఫీసులు, విద్యాలయములలో **Positive energy**ని ప్రసరింపచేయు పైన వ్రాసిన దేవతా వృక్షములు పెంచాలి. గవర్నమెంటు ఆసుపత్రుల ఆవరణలో ఓజోను వాయువును ప్రసరింపచేసి, క్రిములను సంహరించు తులసి, క్రిములను చంపు మారేడు ఈథర్ వాయువు ఉత్పత్తి చేయు రావి, 24 గంటలూ ఆక్సిజన్ వాయువును వదలు వేప చెట్లను పెంచిన, ఆసుపత్రులలోని రోగులు ఆ వాయువుతో త్వరగా స్వస్తత పొందుతారు. మిగిలిన చెట్లను తీసివేసి వాటి స్థానంలో పైన వ్రాసిన చెట్లను పెంచాలి.

**డా॥ రేమెళ్ళ సత్యనారాయణ రావు** **హరేకృష్ణ**
**M.B.B.S., D.V.,**
**స్టేషన్‌తోట, గాంధీ నగర్,**
**నూజివీడు,**
**కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్**
**ఫోన్ : 08656 - 232333**

# ఆవరణలో పెంచవలసిన చెట్లు

దేవతా వృక్షములు :

1. రావి
2. మఱ్ఱి
3. మోదుగ
4. కదంబ (కడిమి)
5. జమ్మి
6. మారేడు (బిల్వ)
7. గంధపుచెట్టు
8. ఎర్రచందనము
9. మేడి (ఔదుంబరం)
10. తెల్ల జిల్లేడు (స్వేతార్కము)

ఔషధ (మూలికా) వృక్షములు :

1. ఉసిరి
2. కరక్కాయ
3. తాణికాయ - ఈ మూడింటిని త్రిఫలములు అంటారు.
4. తెల్లమద్ది (అర్జున) - గుండెజబ్బు తగ్గించును.
5. అశ్వగంధ (పేన్నేరు) - ప్రతి వ్యాధికి యిది మందుగా వాడవచ్చును. పేరులేని వ్యాధికి పెన్నేరు మందు అంటారు.
6. నేరేడు
7. కానుగ

ఔషధ గుణములు కలిగిన తీగ :

తిప్పతీగ **(Tinosporo cardifolia)** : దీనిని ప్రజలలో విరివిగా వ్యాప్తి చేయాలి. భూమిమీద అమృతమును ప్రసాదించు తీగ. ఈ తీగకు మరణము లేదు. దీని నుంచి తీసిన మందు - 'తిప్పసత్తు'ను **(Gulvel satva)** మనం సేవించిన మనకు మరణం లేకుండా చేయును. అంటే అన్ని వ్యాధులను మనవద్దకు రానీయదు. ఇది వ్యాధి నిరోధకశక్తిని ప్రసాదించే అద్భుత **IMMUNO MODULATOR.**

డా॥ రేమెళ్ళ సత్యనారాయణ రావు
M.B.B.S., D.V.,
స్టేషన్‌తోట, గాంధీ నగర్,
నూజివీడు,
కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 08656 - 232333

హరేకృష్ణ

# ఉసిరి (ఆమలక) (EMBLICA OFFCINALIS, PHYLANTHUS EMBLICA)

ఇది కల్పవృక్షము లాంటిది. యిది దేవతా వృక్షము. దీని గాలి తగిలిననూ ఆరోగ్యము కలుగును. షడ్రుచులు (6 రుచులు)లోని ఉప్పు తప్ప మిగిలిన 5 రుచులు - వగరు, తీపి, చేదు, పులుపు, కారము రుచులు దీనిలో ఉన్నవి. దీనిని రాత్రిపూట, ఆదివారము తినరాదు. కారణం తెలియదు. దీనిలో పీచుపదార్ధము, ఖనిజములు, తెలివినిపెంచే భాస్వరము (Phosphorus) B. Compex వున్నవి. ఏ పండులో లేనంత ఎక్కువ విటమిన్ సి 600 మి.గ్రా. వున్నది. ఉసిరి, కరక్కాయ, తానికాయ - యీ మూడు పండ్లను కలిపి త్రిఫలములు అంటారు. ఈ త్రిఫలములు చూర్ణముగా కాని, మాత్రలుగా గాని నిత్యము తీసుకొనుట మంచిది. యివి ఆరోగ్యమునకు భగవంతుడు మనకు ప్రసాదించిన వరము.

ఉసిరి గుణములు :

1. వ్యాధి నిరోధక శక్తిని పెంచును.
2. నిత్య యవ్వనముగా ఉంచుతుంది. వయసు ముదరకనే వచ్చే ముసలితనాన్ని అరికడుతుంది. యవ్వనమును కలిగించు చ్యవనప్రాశ్య లేహ్యములో ఉసిరి ఎక్కువగా వుండును.
3. త్రి దోషమును హరించును. పులుపు రుచివలన వాతమును, తీపి రుచి వలన పైత్యము, వగరు రుచివలన కఫమును తగ్గించును.
4. పళ్ళ వ్యాధులు, కళ్ళ వ్యాధులు రానివ్వదు. కంటికి చలువ చేయును. చర్మమునకు రంగును యిచ్చును.
5. భృంగామలకతైలము - దీనిలో ఉసిరి గుంటగలగర ఆకు (భృంగ) ఉంటుంది. తలనూనెగా మంచిది. యిది వెంట్రుకలు వూడిపోనివ్వదు. వెంట్రుకలను తెల్లబడనివ్వదు. తెల్లవెంట్రుకలను నల్లగా చేయును. కళ్ళకు, మెదడుకు చలువ చేయును. శిరో రోగములను హరించును.
6. ఊపిరితిత్తులు (Lungs)ను ఆరోగ్యముగా ఉంచును. క్షయ, ఉబ్బసం, (Bronchtis, Pneumonia) జలుబు వీటన్నిటిని తగ్గించును. కంఠస్వరాన్ని ఆరోగ్యంగా వుంచుతుంది.వాక్పటుత్వము, పాండిత్యము, జ్ఞానమును పెంచును.
7. సుగర్ వ్యాధి (Diabet's)ని తగ్గిస్తుంది. పసుపు, ఉసిరి కలిపి 'నిశా అమలక' మాత్రలుగా వాడిన సుగరు వ్యాధి ఖర్చు లేకుండా తగ్గును. సుగర్ వ్యాధి రోగులలో కాలక్రమేణా మెదడు, గుండె, కన్ను, Kidneys, Liver యీ అవయవములు చెడిపోకుండా యిది రక్షించును.
8. ప్రేగులలోని పురుగులను చంపును. జీర్ణశక్తిని పెంచును. ఆకలిని పెంచుతుంది. కామెర్లను రానివ్వదు. మూలవ్యాధిని తగ్గించును. విరోచనమును సాఫీగా చేస్తుంది.
9. కీళ్ళనొప్పులు తగ్గిస్తుంది. నరముల బలహీనతను పోగొడుతుంది. స్త్రీలలో రక్తస్రావమును అరికట్టును. హృదయమునకు బలము నిచ్చును. జ్వరాన్ని తగ్గిస్తుంది.
10. దేహములోని ద్రవ పదార్ధములను శుభ్రపరచును. రక్తములోని పెరిగిన కొలెస్టిరాల్‌ను తగ్గిస్తుంది. రక్తమును ఆరోగ్యంగా వుంచును.
11. వాజీకరణము - వీర్యపుష్టిని, సంతానోత్పత్తికి తగిన బలాన్ని ఇస్తుంది. నిత్యమూ తీసుకొన్న వారు 80 సంవత్సరములు వయస్సు కలిగియున్ననూ యువకుని వలె సంభోగశక్తి కలిగియుందురు.
12. బుద్ధిబలమును, మేధాశక్తిని, జ్ఞాపకశక్తిని పెంచును. విద్యార్థులకు మంచిది.
13. వయస్సును నిలుపును. ఆయుస్సును పెంచును. అకాల మృత్యువు రానివ్వదు.

ఒక్క ఉసిరి పండులో యిన్ని మంచి గుణములున్నవి కావుననే దీనిని కల్పవృక్షముగా చెప్పారు. ఉసిరిలో లక్ష్మీదేవి వుంటుందని చెప్పారు. ఆవుపేడతో అలికి ఉసిరి చెట్టుక్రింద కూర్చొని జపము చేసిన మంత్రసిద్ధి కలుగును. మారేడు, ఉసిరి, తులసి చెట్లు మూడూ ఉన్న ప్రదేశము పుణ్యస్థలముగా ఋషులు చెప్పారు.

**డా॥ రేమెళ్ళ సత్యనారాయణ రావు**
**M.B.B.S., D.V.,**
**స్టేషన్‌తోట, గాంధీ నగర్,**
**నూజివీడు,**
**కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్**
**ఫోన్ : 08656 - 232333**

**హరేకృష్ణ**

# కరక్కాయ (TERMINALIA CHEBULA)

**దీని వివిధ నామములు :**

హరీతకీ - అన్ని రోగములను పోగొట్టునది. కరక్కాయ ఈశ్వరుని యందుండి పుట్టిన దగుటచేతను, స్వభావముగా గోరోజన వర్ణముగా ఉండుట చేతన, సమస్త రోగములను హరించునదగుట చేతను కరక్కాయకు 'హరీతకీ' అను పేరు కలిగెను.

అభయ - మృత్యు భయము లేకుండా చేయునది

పథ్యా - చరకుడు పథ్యములలో కరక్కాయను శ్రేష్ఠమైనదిగా చెప్పారు.

అమృత - అమృతమువలె జరామరణములు లేకుండా చేయునది

వయస్త - వయస్సును స్థిరముగా ఉంచునది

కాయస్త - శరీరమును చిరకాలము నిలబెట్టునది.

ధన్వంతరి - మానవులకు వైద్యుడు - ఈయన చేతిలో కరక్కాయ ఉంటుంది. కరక్కాయ యొక్క విశేషమును తెలియచేయుటకు ఈయన చేతిలో కరక్కాయను ధరించినారు.

షడ్రుచులు (6 రుచులు)లోని - ఉప్పు తప్ప మిగిలిన 5 రచులు వగరు, తీపి, చేదు, పులుపు, కారము రుచులు దీనిలో ఉన్నవి. ఉసిరి, కరక్కాయ, తానికాయలను కలిపి త్రిఫలములు అంటారు. వీటిని నిత్యము తీసుకొనాలి. ఈ త్రిఫలములు భగవంతుడు మనకు ప్రసాదించిన వరము. పంచమహా భూతముల యొక్క విస్తారమగు అంశము కరక్కాయలో వున్నవి.

కరక్కాయ గర్భిణీ స్త్రీలు సేవించరాదు. గర్భము పోతుంది.

ఎవరికి తల్లిలేదో వారికి కరక్కాయ తల్లి అని శాస్త్రములో చెప్పారు. ఒక తల్లి తన బిడ్డను ఎంత శ్రద్ధతో పోషించునో అలాగున ఒక కరక్కాయ ఉదరములో ఉండి పదిమంది తల్లుల వలె మానవుని సంరక్షించును.

**కరక్కాయ గుణములు :**

1. ఇది సర్వరోగములందు వాడదగినది. ఇది శ్రేష్ఠమైన పథ్యము.
2. త్రిదోషములను హరించును. దీనియందు తీపి, చేదు, వగరు రుచులుండుటచే పైత్యమును (పిత్తము), కారము, చేదు, వగరు రుచులుండుటచే కఫమును, పులుపు రుచివలన వాతమును హరించును.
3. ఇది వ్రణములను శుభ్రపరచును, మాన్పును, చీమునెత్తురులను హరించును. క్రిములను నశింపచేయును.
4. మంచి విరోచనకారి. మూలవ్యాధులు తగ్గించును. ఉదర వ్యాధులు అన్నియు తగ్గును. ఉబ్బుట తగ్గును. ఆకలి పెంచును. ప్రేగులలోని క్రిములను నశింపచేయును. Liver, Spleenలను ఆరోగ్యముగా వుంచును. అతి మూత్ర వ్యాధిని తగ్గిస్తుంది.
5. కంటిని ఆరోగ్యముగా వుంచును. కంఠస్వరమును బాగుచేయును. ఎక్కిళ్ళు తగ్గును.
6. బుద్ధిబలమును పెంచును. ఆయుస్సును పెంచును. బలము చేయును.
7. శ్వాసకోశములోని కఫమును హరించును. Bronchitisకు మంచిది.
8. బోద కాలు - కరక్కాయ ముద్దను, గోమూత్రముతో కలిపి త్రాగిన బోద కాలు రోగము తగ్గును.
9. భోజనానంతరము కరక్కాయను భుజించిన అన్నపానాదులచే కలిగెడు వాత, పిత్త, కఫ దోషములను శీఘ్రముగా హరించును.
10. కరక్కాయను గోమూత్రములో శుద్ధిచేసి తీసుకొన్నచో కరక్కాయ యొక్క ఔషదగుణము ఎన్నో రెట్లు పెరుగును.

# తానికాయ (TERMINALIA BELLERICA)

**దీని వివిధ నామములు :** అక్షః. విభీతక.

దీనిలో 6 రుచులలోని ఉప్పు తప్ప మిగిలిన 5 రచులు కలిగి ఉండును. ఉసిరి, కరక్కాయ, తానికాయ మూడు పండ్లను కలిపి త్రిఫలములు అంటారు.

**తానికాయ గుణములు :**

1. ఇది 3 దోషములను హరించును. కఫ, పిత్తములపై ఎక్కువగా పనిచేయును.
2. ఇది వేడి చేయును. విరేచనమును చేయును. క్రిములను చంపును.
3. దగ్గు, ఉబ్బస వ్యాధిని ఉపశమింప చేయును.
4. నేత్ర రోగములను హరించును. కళ్ళకలక, కళ్ళమంట, పుసులు కట్టడం వంటి బాధలు తగ్గుతాయి.
5. తలవెంట్రుకలను పెంచును. తెల్లవెంట్రుకలను నల్లబరుచును.
6. త్రిఫలములుగా రోజూ తీసుకొంటే - శరీరంలో కొవ్వు శాతం తగ్గుతుంది. రక్తంలోని కొలెస్ట్రిరాల్‌ను నియంత్రిస్తుంది. కీళ్ళ నొప్పులు, వాపులు తగ్గును. వ్యాధినిరోధకశక్తి పెరుగును. సుఖ విరేచనం అవుతుంది. మధుమేహ వ్యాదిని పాక్షికంగా నియంత్రించడమే కాక ఆ వ్యాధి ముదిరినపుడు వచ్చే గుండె, నేత్ర, కిడ్నీ, లివర్, మెదడు మొ॥గు అవయములకు వచ్చే ఉపద్రవములు (Complications) నుంచి రక్షిస్తుంది.
7. చర్మ, మూల, అజీర్ణ, శ్వాసకోశ వ్యాధులు, కీళ్ళ నొప్పులకు వాడే మందుల తయారీలో తానికాయను ఉపయోగిస్తారు.

**డా॥ రేమెళ్ళ సత్యనారాయణ రావు**
**M.B.B.S., D.V.,**
**స్టేషన్‌తోట, గాంధీ నగర్,**
**నూజివీడు,**
**కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్**
**ఫోన్ : 08656 - 232333**

**హరేకృష్ణ**

# అశ్వగంధ (WITHANIA SOMNIFERA)

దీని వివిధ నామమములు : పెన్నేరు, వాజీకరీ.

అశ్వగంధ వేరు దుంపను ప్రధానంగా ఔషధంలో వాడుతారు. దీని దుంపనుంచి వచ్చే గుర్రపు వాసన కారణంగా 'అశ్వగంధ' అనే పేరు వచ్చినది. దీనిలో వగరు, చేదు రుచులు వున్నవి. దీనిలో ఎన్ని ఔషధ గుణాలున్నాయో చెప్పడానికి 'పేరులేని వ్యాధికి పెన్నేరు మందు' అనే ఒక్కమాట చాలును. అంటే ఏ వ్యాధిలో అయినా అశ్వగంధను వాడవచ్చును. ప్రస్తుతం ప్రపంచమంతా ప్రముఖ ఔషధంగా దీనికి గుర్తింపు వచ్చినది.

ఇది మనస్సుకు ఉత్సాహాన్ని, శరీరానికి శక్తిని యిచ్చే ప్రత్యేకమయిన ఔషధం. ఏ వ్యాధితో బాధపడే వారయినా అశ్వగంధను వాడటంవలన త్వరలో కోలుకొంటారు. ఇది శరీరంలో రకరకాల కణాల అభివృద్ధికి, నూతన కణజాల నిర్మాణ శక్తికి (Cellular Regeneration) సహాయపడుతుంది. వ్యాధి నిరోధకశక్తిని (Immunity) పెంచుతుంది. పై కారణాలవల్ల ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రజ్ఞులు దీనిపై ఆకర్షితులైనారు.

## అశ్వగంధ గుణములు :

1. ఇది ప్రధానంగా వాత, కఫ దోషములను సమస్థితికి తీసుకు వస్తుంది.
2. అశ్వగంధలో కనుగొన్న రసాయనములు - విథాఫెరిన్-ఎ, సోమ్నిసెరిన్, విథనాల్, విథనోలైడ్-బి, క్యుజియో హైగ్రిన్, అనహైగ్రిన్, అనోఫెరిన్ మొ॥నవి.
3. బలమును, దేహపుష్టిని, కాంతిని, పుంస్త్వమును, వీర్యవృద్ధిని చేయును. జఠరాగ్నిని వృద్ధి చేయును.
4. వయస్సును నిలుపును. వార్ధక్య లక్షణాలు, ఆ సమయంలో వచ్చే అనేక శారీరక బాధల తీవ్రతను తగ్గిస్తుంది.
5. క్రీడాకురుల శారీరక బలాన్ని పెంచుతుంది. చిక్కి శల్యమైన వారికి మాంసం వృద్ధి అవుతుంది.
6. మనస్సుమీద వత్తిడిని తగ్గించడం ద్వారా రక్తంలోని ఎక్కువగా వున్న చక్కెర, యూరియా, క్రియేటినిన్‌లను సమస్థితిలోనికి తీసుకు వస్తుందని కొన్ని పరిశోధనల ద్వారా చెప్పారు.
7. దేహములోని మలమును వెడలించును. మూత్రమును జారిచేయును. దీనివలన రక్తములోని Toxins విసర్జింపబడును. రక్త హీనతను పోగొట్టును.
8. మెదడు, నాడీమండలము - మెదడు సంబంధిత వివిధ వ్యాధులలో మంచి ప్రయోజనకారి. చక్కటి నిద్ర పడుతుంది. Anxiety Neurosis ను తగ్గించును. పక్షవాతం రోగులకు వాడిన త్వరగా కోలుకొంటారు.
9. చిన్నపిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది.
10. శరీరంలో పుట్టే Tumors (గడ్డలు, కణుతులు)ను తగ్గిస్తుంది. Cancer గడ్డల పెరుగుదలను అరికట్టవచ్చును.
11. స్త్రీలు - పిండోత్పత్తి చేయు అవయములను, నడుమునకు సత్తువ చేయును. గర్భిణులకు నీరసం పోగొట్టి, గర్భస్థ శిశువు పోషణ చేస్తుంది. బాలింతలో పాలు వృద్ధి చేస్తుంది.
12. శ్వాసకోశ వ్యాధులు - క్షయవ్యాధిని తగ్గిస్తుంది. కఫమును తగ్గిస్తుంది. దగ్గు, ఉబ్బసమును తగ్గించును.
13. కీళ్ళ వాతము తగ్గించుటలో సహాయకారి.
14. కంటి దృష్టిని పెంచుతుంది.
15. పురుషుల్లో శుక్రనష్టం, స్వప్న స్ఖలనాలను తగ్గిస్తుంది. వీర్యవృద్ధి చేయును. దీని గంధమును లింగమునకు రాయుచుండిన లింగమునకు పటుత్వము, బలుపు కలిగించును.
16. అశ్వగంధ నిత్యఋమూ వాడుట మంచిది. అశ్వగంధ, త్రిఫల వాడినచో బి కాంప్లెక్స్ అవసరములేదు.
17. అశ్వగంధ తోటి మందలు - అశ్వగంధ చూర్ణం, మాత్రలు, కాప్స్యూల్స్, అశ్వగంధారిష్ట అశ్వగంధ లేహ్యం. అనేక ఆయుర్వేద మందులలో అనుపానంగా వాడతారు.

డా॥ రేమెళ్ళ సత్యనారాయణ రావు
M.B.B.S., D.V.,
స్టేషన్‌తోట, గాంధీ నగర్,
నూజివీడు,
కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 08656 - 232333

హరేకృష్ణ

# తిప్పతీగ (TINOSPORA CORDIFOLIA)

దీని వివిధ నామములు :

1. గుడూచీ - వ్యాధుల నుండి రక్షించునది.
2. అమృతవల్లి - దీనిని సేవించిన మరణము లేకుండా చేయును, మరియూ చావులేని తీగ.
3. చిన్నరుహ - తెగినచోటునుండి తిరిగి మొలచునది.
4. అమృతసంభవ - అమృతము నుండి పుట్టినది.
5. జ్వరహరిః - జ్వరములను హరించునది
6. రసాయని - జరామరణములను లేకుండా చేయునది.
7. గిలాయ్ - హిందీ నామము.

తిప్పసత్తు - ముదరు తిప్పతీగ కాడనుంచి తీసిన తెల్లని చూర్ణమును తిప్పసత్తు అంటారు.

తిప్పతీగ ఎక్కువగా చెట్లుమీద ప్రాకుచూ పెరుగును. తిప్పతీగను కోసినచో ఆ కోసిన తీగ చావకనే చిరకాలము బ్రతికి యుండును. కొన్ని నెలలు తరువాత కూడా ఆ తీగముక్కను భూమిలో పాతిన అది బ్రతుకును. దీనిలోని ప్రాణశక్తి అంత గొప్పది. దీనిని సేవించిన వారికి వ్యాధులు రాకుండాచేసి, మంచి ఆయుస్సును యిచ్చును. స్వర్గములో అమృతము (సోమరసం)ను యిచ్చు సోమలత, భూమిమీద తిప్పతీగగా అవతరించినదని వేదములో చెప్పారు.

దీని రుచి చేదు, వగరు.

గుడూచీలోని ఔషధ గుణాలకు దీనిలోని టీనోస్పోరిన్, టీనో స్పోరైడ్, కార్డిఫోలైడ్, కార్డిఫాల్ మొ॥లయిన Alkaloids కారణమని ఆధునిక శాస్త్రజ్ఞులు కనుకొన్నారు. కాని దీనిలోని సూక్ష్మమైన ప్రాణశక్తి భౌతిక సైన్సుకు అందనది. ఇది ఒక ప్రధాన ఔషధ ద్రవ్యం. దీనికి జ్వరాన్ని తగ్గించే గుణం వున్నది. క్రిమిహారము, కుష్టును పోగొట్టును. బుద్ధిని వికసింపచేయును. ఆయుస్సును పెంచును. అన్నిటికన్నా ప్రధానం శరీరంలో వ్యాధి నిరోధకశక్తిని పెంచే గుణం దీనిలో ఉన్నది.

త్రిదోషములను (వాత, పిత్త, కఫ) సమానంగా వుంచే ప్రత్యేక గుణం తిప్పతీగలో ఉన్నది.

అన్నిరకాల విషజ్వరాలతో బాధపడేవారు తిప్పసత్తు రోజూ తీసుకొన్న జ్వరము తగ్గును. జ్వరం తగ్గిన పిదప కొన్ని రోజులు వాడిన సంపూర్ణ ఆరోగ్యాన్నియిస్తుంది.

షుగరు వ్యాధి వున్న వారు షుగరు వ్యాధి తగ్గించే అలోపతి మందుల కన్నా, షుగరు వ్యాధిని తగ్గించే ఆయుర్వేద మూలికలు నేరేడు, నేలవేము, నేలఉసిరి, పొడపత్రి, ఉసిరి, పసుపు, వేప, శిలాజిత్తు, మెంతులు, మారేడు.

పై వాటితో కలిపి తిపసత్తును రోజూ వాడినచో షుగరు వ్యాధి తగ్గుటయే కాక ముందు ముందు కిడ్నీ, గుండె, లివరు, మెదడు, కన్ను మొ॥గు ముఖ్యమైన శరీర అవయవములు చెడకుండా ఉండును. ఈ మూలికలలోని ప్రాణశక్తి అంత గొప్పది. షుగరు వ్యాధి రోగులు అతి తక్కువ ఖర్చుతో షుగరు వ్యాధిని కంట్రోల్ చేయగల మూలికలు మన చుట్టూవున్నా, గ్రహించి వాడుకోలేని మాయలో వున్నాము. మూలికలు, దీర్ఘశ్వాసలు (Deep breathing exeruise) ఆసనములు, వ్యాయామము రోజూ పాటించితే సంపూర్ణ ఆరోగ్యము పొందవచ్చును. బీదవారు ముదురు తిప్పతీగ కషాయం నిత్యమూ 1, 2 గ్లాసులు త్రాగిన షుగరు వ్యాధి తగ్గుటయే కాక మంచి ఆరోగ్యం, ఆయుస్సు వస్తుంది. నేను చాలామంది రోగులకు సలహాయిచ్చి యిలా ఖర్చులేని వైద్యం ద్వారా షుగరు వ్యాధి తగ్గుట చూశాను.

Leprosy - కుష్టు వ్యాధినికూడా ఇది పోగొడుతుంది. కుళ్ళిన, దుర్వాసనతో కూడిన చర్మము పోయి మంచి చర్మము వస్తుంది.

కామెర్ల వ్యాధి (Jaundice)లో యిది మంచి ఔషధము. నేల ఉసిరి, తిప్పతీగ ఆకుల రసము కలిపి నిత్యము పరగడుపున తీసికొన్న కామెర్ల వ్యాధి తగ్గును.

గుండెజబ్బు- తిప్పతీగ రసముకాని, తిప్పసత్తు చూర్ణము కాని నిత్యమూ తీసుకొన్న గుండెజబ్బు తగ్గును.

వ్రణము - షుగరు వ్యాధివారికి వచ్చే Ulcers, సెలలువేయు వ్రణము, మాంసమును తినివేయు వ్రణములు మానుటకు తిప్పతీగ ఆకులకు ఆముదము పూసి వేడిచేసి, పైన 2-3 పొరలుగా వేసిన వ్రణములు మానును.

కీళ్ళ వాతము (Joint Pains) - తిప్పసత్తు, శొంఠి, గుగ్గులు కలిపి నిత్యమూ వాడిన కీళ్ళ నొప్పులు, నడుము నొప్పి తగ్గును.

యిది దేహములోని ముఖ్య అవయవములలోని దృష్టద్రవములను వెడలించి ఆ అవయవములకు ఆరోగ్యము నిచ్చును.

సర్పవిషమునకు తిప్పతీగ మంచి మందు. తిప్పతీగ వేరు చూర్ణము 10 గ్రా॥లు ప్రతి 15 నిమిషములకు 3-4 సార్లు లోనికి యివ్వవలెను. యిది వాంతి చేయును. సర్పవిషము పోవును.

ఏ వ్యాధితో బాధపడుచున్నా, ఏ మందు వాడుచున్నా తిప్పసత్తు (గుల్‌వెల్ సత్య, గుడూచిసత్య, గిలాయ్‌సత్య) పావు చెంచా రోజూ 2 సార్లు తీసుకోవచ్చు. యిది సర్వరోగ నివారణి, ఆయుస్సును పెంచేది.

దీని వివిధ ఔషధములు : తిప్పసత్తు, గుల్‌వెల్‌సత్వ, గిలాయ్‌సత్వ, గుడూచిసత్వ, అమృతారిష్ట, గుడూచి కాప్సూల్స్, అమృతభల్లాతకీ లేహ్యం, చ్యవనప్రాశ్య, పంచతిక్త ఘృతం మొ॥లయినవి.

డా॥ రేమెళ్ళ సత్యనారాయణ రావు
M.B.B.S., D.V.,
స్టేషన్‌తోట, గాంధీ నగర్,
నూజివీడు,
కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 08656 - 232333

హరేకృష్ణ

# మారేడు (బిల్వము)

**AEGLE MARMELOS, Boel Tree** శ్రీఫల, మహాకపిద్ధ

మారేడుకాయ - శ్రీ లక్ష్మీదేవి 4 చేతులలోని ఒకచేతిలో మారేడుకాయ ఉండును. ఇది ఆరోగ్యమునకు మంచిది. It stands for Moksha, the highest fruit of Spiritual life. మారేడు లక్ష్మీదేవి అంశము. లక్ష్మీదేవి నామములలో ఓం బిల్వాయై నమః అని ఉన్నది.

మారేడు ఆకుకు 3 దళములు ఉండును. మధ్యదళము శివుడు, కుడవైపు దళము విష్ణువు, ఎడమవైపు దళము బ్రహ్మ అని చెప్పబడినది. బిల్వవనము కాశీతో సమానము. మారేడు చెట్టు ఉన్నచోట శివుడు తాను లింగరూపములో ఉండునని చెప్పెను.

ఇంటి ఆవరణలో బిల్వవృక్షము ఈశాన్యమున ఉన్న ఐశ్వర్యము కలుగును. ఆపదలు ఉండవు. తూర్పున ఉన్న సుఖము కలుగును. పడమర ఉన్నచో పుత్రవంతులగుదురు. దక్షణమున ఉన్నచో యమబాధలు ఉండవు. (స్కాంద పురాణము)

మారేడు, తులసి, ఉసిరి వృక్షములు గల స్థలము మిక్కిలి పుణ్యస్థలమనబడును.

పంచ బిల్వములు - మారేడు, తులసి, వెలగ, వావిల, ఉత్తరేణి.

మారేడు పత్రితో సూర్యుని పూజించరాదు.

చరకుడు - బిల్వము వాతమును, కఫమును హరించునని చెప్పెను.

వేరుగంధము - సర్పవిషమును హరించును.

వేరు - దశ మూలములలో ఒకటి.

ఆకు కషాయము - ఉబ్బసమును తగ్గించును.

మారేడు పండు - దోరపండు మిక్కిలి పండినదానికన్నా మంచిది. వాత, శ్లేష్మమును హరించును. అగ్ని మాంద్యమును అణచును. జఠర దీప్తిని ఇచ్చును. కొన్ని జ్వరములను తగ్గించును.

# మోదుగ చెట్టు

పలాశ, యాజ్ఞిక, బ్రహ్మ వృక్షము

**BUTEA FRONDOSA, Bastard Teak, Flame of the Forest** (అగ్ని జ్వాల)

ఇది దేవతా వృక్షము. నవగ్రహ సమిధలలో హోమము నందు చంద్రునికి మోదుగ సమిధలు. యజ్ఞ హోమంలో వేస్తారు. దీనివలన చంద్రుడికి ప్రీతి కలుగుతుంది.

చంద్రుడు : జీవులకు ఆరోగ్యమును యిస్తాడు. మూలికలను, మూలికా వృక్షములను, పంటలను పోషించుతాడు. తద్వారా ప్రజల ఆరోగ్యమును కాపాడుతూ ఉంటారు. ఆ చంద్రునికి మోదుగ ప్రీతికరమైనది.

యోగులు, పీఠాధిపతులు - తాము ధరించే దండములో మోదుగ కర్రను ఉంచుకొంటారు.

పెద్దలు - కాయలోని గింజల సంఖ్యను బట్టి భవిష్యత్ కాలముయొక్క సుభిక్ష, దుర్భిక్షములను నిర్ణయించుతారు.

బ్రాహ్మణులు 'యజ్ఞోపవీత' సమయంలో మోదుగ పుల్లను పూజలో వాడుతారు.

దీని కర్రలో అగ్ని కలదు. మదించిన నిప్పు పుట్టును.

పశువులు ఉన్నచోట మోదుగ చెట్టు ఉన్నచో ఆ పశువులకు ఏ వ్యాధులు రావు. మోదుగ యిస్తరిలో భోజనం చేయుట ఆరోగ్యకరము.

**MEDICAINAL VALUE**

వేడి చేయు గుణము కలది. వగరు, కారము, చేదు రుచులు కలది. మూల వ్యాధులు (Piles) తగ్గించును. క్రిమిహరము, చిడుమును తగ్గించును. తేలు, సర్పవిషమును హరించును వాత, శ్లేష్మములను హరించును.

యోని గట్టిపడుటకు - మోదుగ చెక్క, మేడి పండును నువ్వుల నూనెతో నూరి, దానికి తేనె కలిపి యోనియందు పూసినా యోని గట్టి పడును.

బలవంతుడు, వీర్యవంతుడగు కుమారుడు పుట్టుటకు - ఒక మోదుగాకును, ఆవుపాలతో మెత్తగా నూరి గర్భిణీ స్త్రీ త్రాగిన వీర్యవంతుడగు పుత్రుని కనును. (భావ ప్రకాశిక-మ. ఖం. 4 భా)

తేలుకాటుకు - మోదుగ గింజలను, జిల్లేడు పాలతో నూరి కాటుపై వేసిన విషము హరించును.

# కదంబ వృక్షము

కడిమి చెట్టు, **ANTHOCEPHALUS CADAMBA :**

ఇది దేవతా వృక్షము. శ్రీ లలితా సహస్ర నామములో అమ్మవారిని "కదంబ వనవాసిన్యై నమః" అని చెప్పారు. శ్రీ సరస్వతీ దేవికి ప్రతి అయినది. బాసర క్షేత్రములో కదంబ వృక్షములు ఉన్నాయి. దీని గాలి దేవతా శక్తితో కూడి యున్నది.

**MEDICAINAL VALUE**

షడ్రుచులలో పులుపు రుచి తప్ప మిగిలిన ఐదు రుచులు దీనియందు ఉన్నవి. వాత, కప, పిత్తములను హరించును. మిక్కిలి వీర్యవృద్ధి చేయును. శరీరమునకు మంచి బలమును, కాంతిని ఇచ్చును. చనుబాలను వృద్ధి చేయును. యోని దోషములు, రక్తదోషములను తగ్గించును. దీని పండు త్రిదోష హరము.